ఎంఎస్ఎంఈడీ
దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక

ఎంఎస్ఎంఈడీ ఇన్‌చార్జి, జాయింట్ డైరెక్టర్ విజయ్‌కుమార్



ఎంఎస్ఎంఈడీ రంగం భారత దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలా పని చేస్తోందని బాలానగర్ నర్సాపూర్ చౌరస్తాలో ఉన్న కేంద్ర ప్రభుత్వ రంగ మైక్రో స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ అండ్ ఫెసిలిటేషన్ సంస్థ ఇన్‌చార్జి, జాయింట్ డైరెక్టర్ విజయ్‌కుమార్ తెలిపారు. విద్యావంతులైన నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలను సూచిస్తూ సొంతగా వారు పరిశ్రమలు ఏర్పాటు చేసుకునేందుకు బ్యాంకు రుణాలు, ముడిసరుకులు తదితర వాటికన్నింటికీ కావాల్సిన సహాయ సహకారాలు అందజేస్తోందని సూచించారు. బుధవారం ఆయన ఆంధ్రజ్యోతికి పలు అంశాలను వివరించారు.

– బాలానగర్, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి)

ఆంధ్రజ్యోతి: ఎంఎస్ఎంఈ సంస్థను ఎప్పుడు ప్రారంభించారు.. దీని ఉద్దేశ్యమేంటి?

జాయింట్ డైరెక్టర్: బాలానగర్ నర్సాపూర్ చౌరస్తాలో 1956లో మైక్రో స్మాల్, మీడియం ఎంట్రీప్రీనర్స్ డెవలప్‌మెంట్ అండ్ ఫెసిలిటేషన్ సంస్థను ప్రారంభించడమైంది. ఈసంస్థ డెవలప్‌మెంట్ కమిషనర్, అండర్ ది మినిస్ట్రీ ఆఫ్ ఎంఎస్ఎంఈ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆధీనంలో సంస్థ పని చేస్తోంది. పారిశ్రామిక రంగ అభివృద్ధే లక్ష్యంగా ఈ సంస్థ పని చేస్తోంది.

ఎంఎస్ఎంఈడీ ద్వార ఎలాంటి సేవలందిస్తున్నారు?

ఎంఎస్ఎంఈడీ సంస్థ కెమికల్, మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, సెరామిక్స్, లెదర్, ఫుట్‌వేర్, మెటలర్జీ పరిశ్రమలకు కావాల్సిన సమాచారాన్ని ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు అందిస్తోంది. పరిశ్రమ ఏర్పాటుకు పూర్తి సమాచారాన్ని సంస్థ అందజేస్తుంది.

పరిశ్రమల ఏర్పాటు కోసం వచ్చే వారికి, పెట్టిన వారికి ఎలాంటి సేవలందిస్తోంది?

పరిశ్రమల ఏర్పాటు చేసిన వారికి లేదా, ఏర్పాటు చేయాలనుకునే వారి కోసం ఎంఎస్ఎంఈడీ సంస్థ అన్ని రకాల సేవలు అందిస్తోంది. పరిశ్రమ ఏర్పాటుకు బ్యాంకు సబ్సిడీ రుణాలు, ముడి సరుకులు, ఉత్పత్తుల అమ్మకాలు, ఎగుమతి, విదేశాల్లో ఏర్పాటు చేసే ఎగ్జిబిషన్లలో పాల్గొనేందుకు కావాల్సిన వివరాలు, మహిళా పారిశ్రామిక వేత్తలకు సబ్సిడీ లాంటి వివరాలను అందజేస్తాం. వీటిపై అవగాహన కోసం ఎంటర్ ప్రీనరీ షిప్ అవేర్‌నెస్ ప్రోగ్రాం, ఎంట్రీప్రీనరీ షిప్ కమ్, స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాలను సంస్థ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన ఔత్సాహికులు అవగాహన కల్పిస్తున్నాం.

ఎంఎస్ఎంఈ స్కీంలను వివరిస్తారా?

ఎంఎస్ఎంఈడీ ద్వార బ్యాంకు రుణాలపై కూడా అవగాహన కల్పిస్తున్నాం. ప్రైమ్ మినిష్టర్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రాం ద్వారా మాన్యుఫ్యాక్చర్ యూనిట్ పెట్టె వారికి రూ.50లక్షలు, సర్వీస్ అండ్ బిజినెస్ సెక్టార్ రూ.20లక్షలు రుణాలు అందజేస్తున్నాం. వీరిలో జనరల్ కేటగిరి వారికి ప్రాజెక్టు కాస్ట్‌లో 15శాతం అర్బన్ ఏరియా వారికి, 25 శాతం రూరల్ ఏరియా వారికి, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీ, ఉమెన్ వారికి 25 శాతం సబ్సిడీ(అర్బన్), రూరల్‌లో 35శాతం సబ్సిడి అందుతోంది. వీటితో పాటు ముద్రా లోన్, స్టాండప్ ఇండియా స్కీం, సీజీటీ ఎంఎస్ఈ, స్పెషల్ క్రెడిట్ లింక్డ్ కాపిటల్ సబ్సిడి, మార్కెటింగ్ సపోర్టు లాంటి స్కీమ్‌లు అందజేస్తున్నాం.

విశ్వకర్మ పథకం గురించి వివరిస్తారా?

ప్రధానమంత్రి విశ్వకర్మ పథకాన్ని సెప్టెంబర్ 17- 2023లో ప్రధాన మంత్రి మోదీ ప్రారంభించారు. ఈ పథకానికి రూ.13,000కోట్లు నిధులు కేటాయించబడ్డాయి. ఈ పథకం 2027-28వరకు అమలు చేయబడుతుంది.

ఈ పథకానికి ఎవరు అర్హులు?

కళాకరులు, హస్త కళాకారులకు ప్రయోజనాలు అందించేందుకు ఈ పథకాన్ని రూపకల్పన చేయడం జరిగింది. వడ్రంగులు, కమ్మరి, కుమ్మరి, స్వర్ణకారులు, చెప్పులుకుట్టే వారు, తాపీమేస్త్రీలు, బుట్టలు, చాపలు, చీపుర్లు, క్షురకులు, పూలదండలు, చాకలి, దర్జీలు, చేపల వలలు, లాక్‌స్మిత్ తయారీదారులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవచ్చు.

ఎలా దరఖాస్తు చేసుకోవాలి?

లబ్ధిదారులు సీఎస్‌సీ(మీసేవా కేంద్రాలు)లేదా గ్రామ పంచాయితీ, వార్డు పంచాయతీ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. విశ్వకర్మకింద నమోదు చేసుకోవడానికి ఎలాంటి రుసుము, చార్జి ఉండదు. సీఎస్సీ ద్వారా నమోదు పథకం కింద సర్టిఫికెట్, ఐడీ కార్డు రిజిస్ట్రేషన్, జారీకి సంబంధించిన మొత్తం ఖర్చు భరిస్తుంది. ఈ సేవా సెంటర్లకు వెళ్లి విశ్వకర్మ పథకానికి దరఖాస్తు చేసుకోవాలని అడిగితే సెంటర్ వారు కావాల్సిన వివరాలు చెబుతారు. మీడియా మిత్రులు ఈ పథకం పేద ప్రజలకు చేరువయ్యేలా కృషి చేయాలని మా విన్నపం.

అసలు చెల్లిస్తే.. వడ్డీ మాఫీ!

నీటి బిల్లుల బకాయిదారులకు శుభవార్త. నాలుగు సంవత్సరాల నుంచి పెండింగ్‌లో ఉన్న నల్లా కనెక్షన్ తీసుకున్న వారు ఇకనైనా మేల్కొని అసలు చెల్లిస్తే వడ్డీ మాఫీ చేసేందుకు కూకట్‌పల్లి జలమండలి అధికారులు రెడీగా ఉన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలిసారి ఇచ్చిన ఓటీఎస్ (వన్‌టైం సెటిల్‌మెంట్) కింద ఈనెల 31వ తేదీ వరకు నీటి బిల్లులు బకాయిలు ఉన్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చు.

– కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి)

- తాగునీటి బకాయిలపై అధికారులు వినూత్న ప్రచారం
- వన్‌టైం సెటిల్‌మెంట్‌కు ఈనెల 31 వరకు గడువు



కూకట్‌పల్లి జలమండలి డీజీఎంలు, మేనేజర్లతో సమీక్షిస్తున్న జీఎం ప్రభాకరరావు (ఫైల్)

పెండింగ్ బకాయిలపై సమీక్ష

గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల సమయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2016, 2020లో రెండు సార్లు ఓటీఎస్ అవకాశం కల్పించగా.. తాజాగా కొత్త ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోపే నీటి బకాయిదారులకు ఊరటనిస్తూ ఓటీఎస్ ఇచ్చింది. కూకట్‌పల్లి తొమ్మిదో డివిజన్ పరిధిలో 50.05 కోట్ల కనెక్షన్లు ఉండగా.. 33,417 కనెక్షన్ దారులు ఓటీఎస్ కింద సెటిల్ చేసుకునేందుకు అర్హత ఉన్నట్టు అధికారులు లెక్కలు తేల్చారు. మొత్తం రూ. 31.93 కోట్లు చెల్లిస్తే రూ. 18.12 కోట్లు మాఫీ చేసేందుకు రెడీగా ఉన్నామని అధికారులు చెబుతున్నారు. దీనిపై ఇప్పటికే భాగ్యనగర్ కాలనీ, కేపీహెచ్‌బీ, మూసాపేట్ డీజీఎంలు, సెక్షన్ల మేనేజర్లతో జనరల్ మేనేజర్ ప్రభాకర్‌రావు ఇప్పటికే సమీక్షలు చేసి బకాయిల వసూళ్లపై ప్రత్యేకంగా టార్గెట్లు ఇచ్చి మరీ పనిచేయిస్తున్నారు. దీంతో ఆయా డీజీఎంలు, మేనేజర్లు క్షేత్రస్థాయిలో ఎక్కడెక్కడ పెండింగ్‌లు ఉన్నాయో ఆయా వినియోగదారులను పిలిపించడం లేదా వారి వద్దకే వెళ్లి మీరు అసలు చెల్లిస్తే వడ్డీ మాఫీ చేస్తామని చెప్పి అవగాహన కల్పిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో చేసిన వసూళ్లకంటే ఈసారి ఎక్కువ చేయాలని ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు అందినట్టు తెలిసింది. దీంతో జలమండలి బాస్ ఆదేశాలను ఏ మాత్రం ఖాతరు చేయకుండా బకాయిలు రాబట్టే పనిలో నిమగ్నమయ్యారు. ఏ చిన్న అవకాశాన్ని కూడా వదలకుండా లక్షల్లో పెండింగ్‌లో ఉన్న వాటికి ఎంత ప్రాధాన్యం ఇస్తున్నారో వేలల్లో ఉన్న వాటికి కూడా అంతే ప్రాముఖ్యత ఇస్తున్నామని చెబుతున్నారు.

బిల్లులు అందుకున్న వారు చెల్లించాల్సిందే..

గత బీఆర్ఎస్ ప్రభుత్వం జీహెచ్ఎంసీ ఎన్నికల సమయంలో గ్రేటర్ పరిధిలో ప్రతి నల్లా కనెక్షన్‌కు 20వేల లీటర్లు ఉచిత హామీ 2020 డిసెంబర్ నుంచి అమల్లో ఉంది. దీనికి మీటరు ఉండడంతో పాటు అది పనిచేస్తే ఓకే.. లేదంటే అటువంటి వారికి కూడా నీటి బిల్లులు జారీ చేస్తూ వచ్చిన చాలా మంది మాకు ఉచిత నీటి సరఫరా స్కీంకు అర్హత ఉందంటూ బిల్లులు చెల్లించకుండా కాలయాపన చేస్తూ వచ్చారు.

ఇటువంటి వారు ఇకనైనా మేల్కొని ఇప్పటి వరకు ఉన్న పెండింగ్ బిల్లులు చెల్లిస్తే వడ్డీ లేకుండా చూస్తామని అధికారులు చెబుతున్నారు. ఎలిజిబులిటీ ఉంటే బిల్లులు చెల్లించిన తర్వాత మీటర్లు, ఆధార్ నంబర్‌తో క్యాన్ నంబర్‌ను లింక్ చేస్తే ఉచిత నీటి సరఫరా కింద జీరో బిల్లులు జారీ చేస్తామని చెబుతున్నారు. అయితే దీనికి ఇంటి యజమానులు కూడా అద్దెకు ఉండే వారి ఆధార్ నంబర్, ప్రాపర్టీ ట్యాక్స్ కట్టిన కాపీ ఇస్తే ఫ్రీ వాటర్ స్కీం అమలు చేసేందుకు జలమండలి అధికారులు రెడీగా ఉన్నారు.

నల్లా దారులకు మంచి అవకాశం

దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న నల్లా బిల్లులను క్లియర్ చేసేందుకు ఓటీఎస్ ద్వారా ముందుకు వచ్చాం. డొమెస్టిక్, కమర్షియల్, బల్క్ సప్లై ఏదైనా సరే పెండింగ్ బిల్లులను ఒకేసారి చెల్లిస్తే వడ్డీ మాఫీ చేస్తాం. మీకు ఏ సందేహం ఉన్నా సెక్షన్ మేనేజర్, డీజీఎం లేదంటే నేరుగా నన్ను కలవచ్చు. ఎవరి పరిధిలో నల్లా దారుడికి ఉపయోగం ఉంటే వారి పరిధిలో క్లియర్ చేస్తాం. ఈఅవకాశాన్ని నల్లా దారులు సద్వినియోగం చేసుకుంటారని ఆశిస్తున్నా.

– ప్రభాకరరావు, జీఎం జలమండలి, కూకట్‌పల్లి



కూకట్‌పల్లి రైతు బజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబర్ 23(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో కిలో కూరగాయల ధరలు ఇలా ఉన్నాయి. టమోట రూ.43, వంకాయ రూ.40, బజ్జి మిర్చి రూ. 75, కాకరకాయ రూ. 38, బీరకాయ రూ. 55, క్యాబేజీ రూ.26, బీనిన్స్ రూ. 125, క్యారెట్ రూ. 45, గోబిపువ్వు రూ.18, దొండకాయ రూ.40, చిక్కుడుకాయ రూ.65, గోరు చిక్కుడు రూ. 45, బీట్‌రూట్ రూ.28, క్యాంప్సికం రూ. 80, ఆలుగడ్డ రూ. 37, కీర రూ. 25, దోసకాయ రూ. 35, సొరకాయ రూ. 25, పొట్లకాయ రూ.18, కంద రూ.65, ఉల్లిపొరక రూ. 45, ఉల్లిగడ్డ రూ.45, మామిడి కాయ రూ. 15-20, అరటికాయ రూ.8-9, చామగడ్డ రూ.43, ముల్లంగి రూ. 4-5, చిలగడ దుంప రూ. 40, గుమ్మడికాయ రూ. 30, నిమ్మకాయలు రూ. 50-60, మునగ కాయలు రూ. 8-10, బొప్పాయి రూ. 40, పుట్టగొడుగులు రూ. 40, ఎండు మిర్చి రూ. 220, అల్లం రూ. 160, వెల్లుల్లి రూ. 380, చింతపండు రూ. 140, పండు మిర్చి రూ. 80, ఉసిరి రూ. 80, కరివేపాకు రూ. 70, పర్వల్ రూ. 45, పల్లికాయ రూ. 65, లోబా రూ. 40, ఆ కాకరకాయ రూ. 95. పైనపేర్కొన్న ధరలు గురువారం రోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

'స్వదేశీ' విధానంతో స్వయం సమృద్ధి : గవర్నర్



స్వదేశీ మేళాను ప్రారంభిస్తున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

పంజాగుట్ట, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): 'స్వదేశీ' అనేది కేవలం ఆర్థికపరమైన విధాన కాదని.. ఇది స్వయం సమృద్ధికి తారక మంత్రమని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. స్వదేశీ జాగరణ మంచ్, స్వావలంబి భారత్ అభియాన్ ఆధ్వర్యంలో నెక్లెస్ రోడ్ పీపుల్స్ ప్లాజాలో ఏర్పాటు చేసిన స్వదేశీ మేళాను గవర్నర్ జిష్ణుదేవ్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత 30 సంవత్సరాలుగా స్వదేశీ జాగరణ మంచ్ స్థానిక కళాకారులను, స్థానిక ఉత్పత్తులను, స్థానిక వ్యాపారులను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. స్వదేశీ వస్తువులను కొనుగోలు చేసి వినియోగించడం వల్ల దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ మేళాలో 350 స్టాల్స్‌ను ఏర్పాటు చేయగా, ఈ నెల 27 వరకు మేళా కొనసాగనుంది. ఈ కార్యక్రమంలో స్వదేశీ జాగరణ మంచ్ జాతీయ కన్వీనర్ సీఏఆర్ సుందరం స్వదేశీ జాగరణ మంచ్ తెలంగాణ కన్వీనర్ హరీశ్‌బాబు, గంగోత్రి డెవలపర్స్ సీఎండీ మధురాంరెడ్డి, స్వావలంబి భారత్ అభియాన్ కన్వీనర్ జి.రమేష్ గౌడ్, స్వదేశీ మేళా కన్వీనర్ ఇంద్రసేనారెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులు పంపిణీ చేస్తున్న పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

హైదర్‌నగర్, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): అర్హులందరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. బుధవారం సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు ఆయన పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... హఫీజ్‌పేట గంగారానికి చెందిన నాసర్‌ఖాన్‌కు రూ.60,000, ప్రగతినగర్‌కు చెందిన మంజులతకు రూ. 60,000 మంజూరైనట్టు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... సీఎం రేవంత్‌రెడ్డి పేదల పక్షపాతి అని, ఆపదలో ఉన్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతర సేవలు అందిస్తూ ఆపన్నహస్తంలా ఆదుకుంటోందన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అశోక్‌గౌడ్, నాయకులు చంద్రకాంత్‌రావు, శ్రీనివాస్‌యాదవ్, బ్రిక్ శ్రీనివాస్, రాజేందర్, ఎండీ ఇబ్రహీం, అనిల్, సాంబయ్య, శ్రీహరి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్‌కు అభినందనలు

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబర్ 23 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్‌పర్సన్‌గా నియమితులైన కాల్వ సుజాతను బుధవారం కాంగ్రెస్ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ మాజీ ప్రధాన కార్యదర్శి కొప్పిశెట్టి దినేష్‌కుమార్ కలిసి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో గంధం రాజు, పెంద్రు రమారెడ్డి, రాజేష్ యాదవ్, సుబ్బు నాయుడు, దార్ల వనజ, వీణ, సుజాత, వాణి, రోజా, దుర్గా, సరోజ తదిరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఫార్మా ఇండియా ఎక్స్‌పో-2024



ఎక్స్‌పో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న స్వదేశీకుమార్, దుండ్ర కుమారస్వామి, డాక్టర్ వినయ్ తదితరులు

పంజాగుట్ట, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): ఇండియన్ ఎగ్జిబిషన్ సర్వీసెస్ ఆధ్వర్యంలో జెనెసిస్ ఇన్నర్మేటిక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో మాదాపూర్‌లోని హైటెక్స్‌లో ఈనెల 24, 25, 26 తేదీల్లో ఫార్మా ఇండియా ఎక్స్ పో-2024 నిర్వహించనున్నారు. ఈ ఎక్స్‌పోలో దేశ, విదేశాలకు చెందిన ఫార్మా, హెల్త్ కేర్, టెక్నాలజీ రంగ నిపుణులు పాల్గొంటారని ఇండియన్ ఎగ్జిబిషన్ సర్వీసెస్ సీఈవో స్వదేశీకుమార్ తెలిపారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో క్లినికల్ సైంటిస్ట్, జాతీయ బీసీ దళ్ అధ్యక్షులు దుండ్ర కుమారస్వామి, జెనెసిస్ ఇన్నర్మేటిక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో డాక్టర్ వినయ్, క్లినిసోల్ వ్యవస్థాపకుడు సీఎస్ ముజీబుద్దీన్, డాక్టర్ శ్రీధర్‌రెడ్డి, ఎన్.కె.సైగల్ తదితరులు ఎక్స్‌పో పోస్టర్‌ను ఆవిష్కరించారు. మూడు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో వివిధ అంశాలపై చర్చించనున్నట్లు వారు తెలిపారు.

చెక్కుల పంపిణీ



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు

హైదర్‌నగర్, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): సీఎం రిలీఫ్‌ఫండ్ కింద 27 మంది లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను బుధవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కూకట్‌పల్లిలోని క్యాంపు కార్యాలయంలో అందజేశారు. మంజూరైన రూ.9,68,500 చెక్కులను లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదవారికి వైద్య సహాయానికి సీఎం రిలీఫ్‌ఫండ్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. మాజీ కార్పొరేటర్ శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర మాజీ మంత్రికి సత్కారం



కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణను బుధవారం కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్‌రెడ్డి సత్కరించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారని, వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్యకర్తలు కృషి చేయాలని సర్వే సత్యనారాయణ ఈసందర్భంగా పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంజీవ రావు, చిటకోరు కృష్ణ, శేఖర్ గౌడ్, శేఖర్, రవూఫ్ పాల్గొన్నారు.

– కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి)

ఎస్ఆర్‌డీపీ పనులను త్వరగా పూర్తిచేయండి

- జీహెచ్ఎంసీ కమిషనర్



శిల్పా లే అవుట్‌లో వంతెన పనులను పరిశీలిస్తున్న జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబరిది


హైదరాబాద్ సిటీ, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): ఎస్ఆర్‌డీపీలో భాగంగా నిర్మిస్తోన్న వంతెనలు, ఆర్‌ఓబీ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబరిది ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. బుధవారం శిల్పా లే అవుట్-2, అరాంఘర్ నుంచి జూపార్కు వరకు నిర్మిస్తోన్న వంతెనల పనులను హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్, ఇంజనీర్ ఇన్ చీఫ్ దేవానంద్, జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డితో కలిసి పరిశీలించారు. శాస్త్రిపురం ఆర్‌ఓబీ పనులను వేగవంతం చేసి త్వరగా అందుబాటులోకి వచ్చేలా చూడాలన్నారు. 33 కేవీ విద్యుత్ లైన్ కారణంగా శిల్పా లే అవుట్ వంతెన నిర్మాణంలో జాప్యం జరుగుతోందని ఇంజనీర్లు చెప్పగా.. వెంటనే టీజీఎస్‌పీడీసీఎల్ అధికారులతో కమిషనర్ మాట్లాడారు. విద్యుత్ లైన్ తొలగించాలని సూచించారు. అరాంఘర్ వంతెన పనులను వేగిరం చేయాలని, ఎప్పటి కప్పుడు పర్యవేక్షించాలన్నారు.

ఓయూ బోటనీ విభాగం ప్రాజెక్టు వర్క్‌లో ఆవిష్కరణ

- పేటెంట్ హక్కుల కోసం ఓయూ దరఖాస్తు







'పరగమంజరి' సరికొత్త డిజైన్

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): పువ్వుల పుప్పొడి స్వరూపంలోని సంక్లిష్టమైన అందాన్ని వస్త్ర రూపకల్పనలో పొందుపరిచి 'పరగమంజరి' అనే సరికొత్త డిజైన్‌ను రూపొందించినట్లు ఉస్మానియా యూనివర్సిటీ ప్రకటించింది. ప్రసిద్ధి గాంచిన కలంకారి, పోచంపల్లి, ధర్మవరం ఉప్పాడ సంప్రదాయాలకు సమానంగా సరికొత్తగా పరగమంజరి అనే వినూత్న డిజైన్‌ను ఉస్మానియా యూనివర్సిటీలోని బోటనీ విభాగం ప్రాజెక్ట్ వర్క్‌లో భాగంగా తీసుకొచ్చింది. ఈ సరికొత్త డిజైన్ కొత్త తరానికి అద్భుతమైన దుస్తులను ఉత్పత్తి చేయడానికి దోహదపడుతుందని ఓయూ బోటనీ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అల్లం విజయ భాస్కర్ రెడ్డి, ఎంఎస్సీ విద్యార్థిని శివానీ నేత తెలిపారు. ఈ సరికొత్త అంశానికి పేటెంట్ హక్కుల కోసం దరఖాస్తు చేశామన్నారు. పరగమంజరి వస్త్ర, డిజైన్ పరిశ్రమలు రెండింటిపై గణనీయమైన ప్రభావం చూపుతుందని భావిస్తున్నామని తెలిపారు. పుప్పొడి అలంకార నమూనాల నుంచి తీసుకున్న ప్రత్యేకమైన ప్రేరణనని, సహజమైన సూక్ష్మ మూలకాలను వస్త్ర రూపకల్పనలో చేర్చడం ఇదే మొదటిసారని తెలిపారు. ఈ శాస్త్రీయ అంశాలను టెక్స్‌టైల్ డిజైన్‌లో ఏకీకృతం చేయడం ద్వారా పరగమంజరి భవిష్యత్ టెక్స్‌టైల్ టెక్నాలజీ పాఠ్యాంశాల్లో చేర్చడానికి మార్గం సుగమం చేస్తుందన్నారు.

నెక్సస్ మాల్‌లో త్రీడీ స్క్రీన్ ఏర్పాటు

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): ట్విన్‌స్టాక్డ్ అనామోర్ఫిక్ క్యూబాయిడ్స్ ప్రిస్‌మోక్స్‌ను బుధవారం కేపీహెచ్‌బీలోని నెక్సస్ మాల్‌లో ఆవిష్కరించారు. రిటైల్ ప్రకటనలు, బ్రాండ్స్‌ను వీక్షించేందుకు ఎటువంటి త్రీడీ స్క్రీన్‌ను నెక్సస్ సెలక్ట్ ట్రస్ట్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ నిశాంక్ జోషీ, ఖుషీ అడ్వర్టైజింగ్ సీఈవో విమ తెలాంగ్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రపంచంలోనే ఈ తరహా ప్రకటనల స్క్రీన్ కలిగిన ఏకైక మాల్ నెక్సస్ అన్నారు. నెక్సస్‌తో తమ వ్యాపారాన్ని జాతీయస్థాయిలో ఉన్న ఇతర నగరాల్లోని మాల్స్‌కు విస్తరిస్తామని ఖుషీ సీఈవో పేర్కొన్నారు.

పోలీస్ అమరవీరులు.. త్యాగాల తురుపు ముక్కలు..

- పాట రాసిన ఏసీపీ నాగభూషణంను అభినందించిన సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి



ఏసీపీ నాగభూషణంను అభినందిస్తున్న సీపీ అవినాశ్ మహంతి, జాయింట్ సీపీ జోయల్ డేవిస్

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): పోలీస్ అమరవీరులు.. త్యాగాల తురుపు ముక్కలు.. అంటూ పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ, విధి నిర్వహణలో వారు కనబరిచిన ధైర్యాన్ని, నిజాయితీని ప్రతిబింబించేలా పాట రాసిన శంషాబాద్ ట్రాఫిక్ ఏసీపీ నాగభూషణం పరికెను సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి, జాయింట్ కమిషనర్ జోయల్ డేవిస్ బుధవారం కమిషనరేట్ కార్యాలయంలో అభినందించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. ప్రజారక్షణ, శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తూ.. విధి నిర్వహణలో అసువులుబాసిన పోలీస్ అమరవీరుల గురించి పాట రాయడం, దానికి సంగీతం సమకూర్చి పోలీస్ శాఖకు అందించడం అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా పాటను ఆలపించిన నాంపల్లి పోలీస్‌స్టేషన్ హోంగార్డు వెంకటయ్య, సంగీతం సమకూర్చిన వెంకట్ బోస్కాలకూ సీపీ శుభాకాంక్షలు తెలిపారు.

ప్రభుత్వంలో ఆర్టీసీ విలీన తేదీని ప్రకటించాలి

- టీజేఎంయూ



సమావేశంలో మాట్లాడుతున్న టీజేఎంయూ వ్యవస్థాపక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్

రాంనగర్, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీన తేదీని వెంటనే ప్రకటించాలని తెలంగాణ మజ్దూర్ యూనియన్ (టీజేఎంయూ) వ్యవస్థాపక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.హనుమంతు ముదిరాజ్ డిమాండ్ చేశారు. బుధవారం సుందరయ్యవిజ్ఞాన కేంద్రంలో టీజేఎంయూ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేతన సవరణ చేయాలని, కార్మికులపై పనిభారాన్ని తగ్గించాలని, యూనియన్లకు అనుమతి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా యూనియన్ నూతన కమిటీని నియమించారు. అధ్యక్షుడిగా డీవీకే రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ స్వాములయ్య, చీఫ్ వైస్ ప్రెసిడెంట్ పి.శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి కె. హనుమంతు ముదిరాజ్, ఉపాధ్యక్షులు గోలీ రవీందర్, వెంకటేశ్వర్లు, సంయుక్త కార్యదర్శిగా పి.కె.మూర్తి నియమితులయ్యారు.

కుటుంబసభ్యులకు భారం కాకూడదని
95 సంవత్సరాల వృద్ధురాలి ఆత్మహత్య

చిక్కడపల్లి, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): కుటుంబసభ్యులకు భారం కాకూడదని 95 సంవత్సరాల వృద్ధురాలు ఆత్మహత్యకు పాల్పడింది. చిక్కడపల్లి ఇన్‌స్పెక్టర్ బి. రాజునాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. జవహర్‌నగర్‌లోని దీక్షిత అపార్ట్‌మెంట్స్‌లో సరోజినీదేవి(95) నివసిస్తున్నారు. ఆమె గతంలోనే చనిపోయాడు. ముగ్గురు కుమార్తెలు, ఇద్దరు కుమారులున్నారు. ఒక కుమారుడు అమెరికాలో ఉంటారు. మరో కుమారుడు సరోజినీదేవి ఇంటికి సమీపంలోనే మరో అపార్ట్‌మెంట్‌లో ఉంటున్నాడు. సరోజినీదేవిని చూసుకోవడానికి సహాయకురాలిని ఏర్పాటు చేశారు. కుటుంబసభ్యులు కూడా వచ్చి ఆమె బాగోగులు చూస్తుంటారు. రెండురోజుల నుంచి సహాయకురాలు పనిలోకి రావడంలేదని సమచారం. బుధవారం సరోజినీదేవి అగ్గిపెట్టెతో చీరకు నిప్పంటించుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఇంట్లోనుంచి పొగలు వస్తుండడంతో చుట్టుపక్కల వారు పోలీసులకు సమాచారం అందించారు. వారు వచ్చి 80 శాతం కాలినగాయాలు కావడంతో ఆమె అప్పటికే మృతిచెందినట్లు గుర్తించారు. కుటుంబసభ్యులకు భారం కాకూడదనే సరోజినీదేవి ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చని ఇన్‌స్పెక్టర్ రాజునాయక్ తెలిపారు.



మహిళకు సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కును పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

హైదర్‌నగర్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో బుధవారం 27 మందికి మంజూరైన సీఎం రిలీఫ్‌ఫండ్ రూ.9,68,500ను లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవారికి వైద్య సహాయం కోసం సీఎం రిలీఫ్‌ఫండ్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

టపాసుల దుకాణాల ఏర్పాటుపై సమీక్ష

చందానగర్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): చందానగర్ రాబోయే దీపావళి పండుగను పురస్కరించుకుని టపాసుల దుకాణాలను ఏర్పాటు చేసే ఖాళీ స్థలాల్లో ఏర్పాటు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని చందానగర్ సర్కిల్-21 ఉపకమిషనర్ మోహన్‌రెడ్డి అన్నారు. టపాసుల దుకాణాల ఏర్పాటు విషయంపై బుధవారం ట్రాఫిక్ పోలీస్, అగ్నిమాపక, జీహెచ్‌ఎంసీ విభాగాల అధికారులతో సమీక్షా సమావేశాన్ని డీసీ చాంబర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలను వివరించారు. జనావాసాలు లేని ఖాళీస్థలాల్లోనే టపాసుల దుకాణాల ఏర్పాటుకు అనుమతులు ఇవ్వాలని సూచించారు. అనుమతుల విషయంలో అగ్నిమాపక, పోలీస్ ధ్రువీకరణ పత్రాల ఆధారంగానే జీహెచ్‌ఎంసీ అనుమతులు ఇస్తుందని తెలిపారు. ఎలాంటి ప్రలోభాలకూ లొంగకుండా, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు.

పోలీస్ అమరవీరులు.. త్యాగాల తురుకు ముక్కలు..

- పాట రాసిన ఏసీపీ నాగభూషణంను అభినందించిన సైబరాబాద్ సీపీ



నాగభూషణంను అభినందిస్తున్న సీపీ అవినాశ్, జాయింట్ సీపీ జోయల్ డేవిస్

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): పోలీస్ అమరవీరులు.. త్యాగాల తరుకు ముక్కలు.. అంటూ పోలీస్ అమర వీరుల త్యాగాలను స్మరిస్తూ, విధి నిర్వహణలో వారు కనబరిచిన ధైర్యాన్ని, నిజాయితీని ప్రతిబింబించేలా పాట రాసిన శంషాబాద్ ట్రాఫిక్ ఏసీపీ నాగభూషణం పరికె ను సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి, జాయింట్ కమిషనర్ జోయల్ డేవిస్ బుధవారం కమిషనరేట్ కార్యాలయంలో అభినందించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. ప్రజారక్షణ, శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తూ.. విధి నిర్వహణలో అసువులుబాసిన పోలీస్ అమర వీరుల గురించి పాట రాయడం, దానికి సంగీతం సమకూర్చి పోలీస్ శాఖకు అందించడం అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా పాటను ఆలపించిన నాంపల్లి పోలీస్‌స్టేషన్ హోంగార్డు వెంకటయ్య సంగీతం సమకూర్చిన వెంకట్ బొస్కాలకూ సీపీ శుభాకాంక్షలు తెలిపారు.

ఐటీకారిడార్.. స్టంట్లతో హడల్

వీకెండ్‌లో రోడ్లపై రాత్రిపూట రేస్‌లు

- వాహనదారులను హడలెత్తిస్తున్న రేసింగ్‌లు
- అధికంగా రాయదుర్గం, నాలెడ్జ్ సిటీ ప్రాంతాల్లోనే..
- కేసులు పెడుతున్నా.. మారని తీరు

వీకెండ్‌లో రాత్రుళ్లు ఐటీకారిడార్ రోడ్లపై బైక్‌స్టంట్లు, బైకోరేసింగ్‌లతో కొందరు యువత హడలెత్తిస్తున్నారు. పోలీసులు కేసులు నమోదు చేస్తున్నా.. వాహనాలను సీజ్ చేసినా.. కౌన్సెలింగ్ ఇస్తున్నా.. కోర్టుల్లో జరిమానాలు విధిస్తున్నా 'ఐ డోంట్ కేర్' అంటూ రయ్..రయ్..మంటూ చేజింగ్ చేస్తున్నారు. దీంతో వాహనదారులు, సామాన్యులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇలాంటి ఘటనలు రాయదుర్గం, నాలెడ్జ్ సిటీ ప్రాంతాల్లోనే అధికంగా చోటుచేసుకుంటున్నాయి.



బైక్ స్టంట్‌లు చేస్తున్న యువత

రాయదుర్గం, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): ఐటీకారిడార్‌లో శని, ఆదివారాల్లో రాత్రిళ్లు రహదారులపై కొందరు యువత ప్రమాదకర స్థితుల్లో బైక్‌రేస్‌లు చేస్తూ, స్టంట్లు కొడుతున్నారు. రేసింగ్ చేస్తూ.. బైక్‌లను గాలిలోకి లేపుతూ.. మంటలు పుట్టిస్తున్నారు. కొందరు అయితే అతివేగంగా డ్రైవింగ్ చేస్తూ.. స్టాండ్‌లను రోడ్డుకు తాకేలా కాళ్లతో పట్టి మంటలు పుట్టేలా చేస్తున్నారు. దీంతో తోటి వాహనదారులు హడలిపోతున్నారు. ఎక్కడ ప్రమాదం జరుగుతుందోనని, తామెక్కడ యాక్సిడెంట్‌కు గురవుతామోనని భయపడిపోతున్నారు. తాజాగా శనివారం రాత్రి రాయదుర్గం నాలెడ్జ్ సిటీలోని రహదారులపై ప్రమాదకర స్థితిలో బైక్‌రేస్, స్టంట్లు చేస్తున్న 10 మంది బైక్ రైడర్లను పోలీసులు అదుపులోకి తీసుకొని బైక్‌లను సీజ్ చేశారు. శని, ఆదివారాలు వచ్చిందంటే చాలు బైక్ రైడర్లు రెచ్చిపోతున్నారు.

కేసులు పెడుతున్నా.. అంతే..

బైక్ స్టంట్లు, బైక్ రేసింగ్‌లు చేస్తున్న రైడర్లపైన పోలీసులు అనేకమార్లు కేసులు నమోదు చేస్తున్నా వారు లెక్క చేయడంలేదు. కొంతకాలంగా రాయదుర్గం, నాలెడ్జ్‌సిటీ ప్రాంతాల్లో రోడ్లు విశాలంగా స్ట్రేయిట్‌గా ఉన్నాయి. దీంతో బైక్‌రైడర్లు ఈ ప్రాంతాల్లో తమ బైక్‌లతో స్టంట్లు చేసేందుకు ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారు.

పేద, మధ్య తరగతి యువతే ఎక్కువ

ఒకప్పుడు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు తమకు లక్షల్లో జీతాలు వచ్చే సరికి ఖరీదైన బైక్‌లు కొని సరదా కోసం బైక్ రైడింగ్, రేసింగ్‌లకు పాల్పడే వారు. కానీ కాలక్రమేనా సాఫ్ట్‌వేర్ కంపెనీల్లో వచ్చిన పోటీతత్వంతో ఆ ఉద్యోగుల్లో ఉద్యోగ భద్రత ప్రశ్నార్థకంగా మారింది. దీంతో వారు తమ ఉద్యోగాన్ని కాపాడుకునేందుకు ఎప్పటికప్పుడు టెక్నాలజీని అప్‌డేట్ చేసుకోవడంలో మగ్నమై, ఇలాంట్ సరదాలకు దూరం అవుతున్నారు. అయితే ఈ సరదా నేడు పేద, మధ్య తరగతి యువతకు పాకింది. చిన్నా చితకా ఉద్యోగాలు చేసుకుంటూ జీవనం సాగించే యువకులే స్టంట్ల బాట పడుతున్నారు. సుమారు 18వేల జీతం తీసుకునే యువకుడు రూ.2.80 లక్షల విలువ చేసే బైక్‌ను లోన్ ద్వారా కొని బైక్‌రేస్, స్టంట్లు చేస్తున్నాడని పోలీసుల విచారణలో తేలింది. ఇప్పటి వరకు పోలీసులు 4 నెలలుగా నమోదు చేసిన కేసుల్లో ఎక్కువ మంది యువకులు 20 నుంచి 28 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన వారే ఉండడం విస్మయం కలిగిస్తోంది. వీరిలో కార్పెంటర్, ఇళ్లలో పీఓపీ పనులు చేసుకునే కూలీలు, పేయింటర్లు, ఎలక్ట్రీషియన్లు, చిన్నచిన్న పనులు చేసుకునే వారు ఎక్కువగా ఉన్నారని పోలీసులు చెబుతున్నారు.

ట్రెండ్ కోసం స్టంట్లు..

ప్రస్తుతం సోషల్ మీడియాలో బైక్ స్టంట్లు, బైక్ రేసింగ్‌ల వీడియోలకు ఆదరణ లభిస్తున్నాయి. దీంతో యువకులు తమ బైక్‌లతో పలు రకాల స్టంట్లు చేసి ట్రెండింగ్ వీడియోలు రికార్డుచేసి సోషల్ మీడియాలో పెడుతున్నారు. ఇందు కోసం యువత ప్రమాదకరమైన బైక్‌రైడ్ స్టంట్లకు పాల్పడుతున్నారు. ఇలాంటి స్టంట్ల కారణంగా ఫ్యామిలీలతో రోడ్లపై వెళ్లే ఇతర వాహనదారులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. బైక్ రైడర్ల స్టంట్లతో విసిగి పోయిన సామాన్యులు పోలీసుల దృష్టికి తీసుకెళుతున్నారు. దీంతో పోలీసులు ఈ రోడ్లపైన ప్రత్యేక నిఘాఏర్పాటు చేసి బైక్ రేసింగ్‌లు, స్టంట్లు చేస్తున్న వారిని అదుపులోకి తీసుకొని బైక్‌లను సీజ్‌చేస్తున్నారు. అయినా బైక్ రైడర్లలో ఎలాంటి మార్పు రావటం లేదని పోలీసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

శిక్షలు కఠిన తరం చేయాలి

బైక్ రేసర్లపై పోలీసులు ఇప్పుడు ఉన్న చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసి కోర్టులో అప్పగిస్తున్నారు. అయితే బైకర్లు కోర్టులో పెనాల్టీ రూ.5 వేల నగదు కట్టి, కొన్ని కేసుల్లో బేయిల్‌పైన బయటకు వచ్చి మళ్లీ బైక్ రేసింగ్‌లకు పాల్పడుతున్నారు. రూ.5 వేలు నగదు పెనాల్టీగా చెల్లించడానికి చిరుఉద్యోగాలు చేసుకునే యువత వెనకాడటం లేదు అనేది అందర్నీ ఆశ్చర్య పరుస్తోంది. అయితే నిందితులపైన కేసులు కఠిన తరం చేస్తే తప్ప వీరిని అరకట్టలేమని వాహనదారులు చెబుతున్నారు. అధికారులు బైక్ రైడర్లపై మరింత కఠినతరమైన శిక్షలు అమలు చేసి, వీటిని అరికట్టాలని కోరుతున్నారు.

అన్ని అనుమతులూ పొందాలి

- తర్వాతే ఇళ్ల నిర్మాణాలను ప్రారంభించాలి
- అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపుతాం
- చందానగర్ సర్కిల్-21

ఏసీపీ నాగిరెడ్డి



ఇంటర్వ్యూ

చందానగర్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): భవన నిర్మాణదారులు అన్ని అనుమతులు పొందిన తర్వాతే నిర్మాణ పనులను ప్రారంభించాలని చందానగర్ సర్కిల్-21 ఏసీపీ నాగిరెడ్డి అన్నారు. అనుమతులు లేకుండా చట్టవ్యతిరేకంగా నిర్మాణాలు చేపడితే వారిపై కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బుధవారం ఆంధ్రజ్యోతి ఆయనతో ప్రత్యేక ఇంటర్వ్యూ నిర్వహించింది.

అనుమతులు లేని ఇళ్ల నిర్మాణదారులపై ఎలాంటి చర్యలు తీసుకుంటారు?

మొదటగా అనుమతులు లేకుండా ఇళ్ల నిర్మాణాలను చేయవద్దు. ఒకవేళ చేస్తే ప్రారంభ దశలోనే గుర్తించి అనుమతులు తీసుకునేలా చర్యలు తీసుకుంటాం.

అక్రమ నిర్మాణాలను ఎలా అదుపు చేస్తారు?

అన్ని అనుమతులు తీసుకున్న తర్వాతే నిర్మాణాలు చేపట్టాలి. క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం.

నాలాలను ఆక్రమించి నిర్మాణాలు చేస్తున్న వారిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారు?

సహజ సిద్ధంగా నాలాలు ఉంటేనే వర్షపు, వరద నీరు సాఫీగా వెళ్తుంది. దీంతో ఎలాంటి సమస్యలూ రావు. నాలాలను ఆక్రమించి నిర్మాణాలు చేస్తే వర్షపునీరు సాఫీగా వెళ్లకుండా ఇళ్లలోకి చేరి ప్రజలు ఇబ్బందులకు గురవుతారు. ఎంతటివారైన నాలాలను ఆక్రమించి నిర్మాణాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం.

నిర్మాణాల విషయంలో ఉన్నతాధికారులు, రాజకీయ నాయకుల ఒత్తిడి ఉందని తెలుస్తుంది? ఎలా అధిగమిస్తారు?

చట్టానికి అందరూ సమానులే. ఎవరి ఒత్తిడికి, ప్రలోభాలకు లొంగకుండా మాపని మేము చేసుకుంటూ వెళ్తాం.

గతంలో అనుమతి లేకుండా నిర్మించిన నిర్మాణాలపై చర్యలు తీసుకుంటారా?

చందానగర్ సర్కిల్‌లో గతంలో అనుమతులు లేకుండా నిర్మించిన భవనాలు ఉన్నట్లు మా దృష్టికి రాలేదు. ఒకవేళ ఉంటే వారు ఇప్పటికే బీఆర్‌ఎస్ దరఖాస్తు చేసుకుంటే ఉన్నతాధికారుల ఆదేశానుసారం చర్యలు తీసుకుంటాం.

ఫుట్‌పాత్‌లపై డబ్బాలు వేసి పాదచారులు వెళ్లడానికి ఇబ్బందిగా ఉందని పులువురు మీ దృష్టికి తీసుకువచ్చారు. ఎలాంటి చర్యలు తీసుకుంటారు?

ఫుట్‌పాత్‌లను ఆక్రమించి కొందరు వ్యాపారాలు చేస్తున్నారని మా దృష్టికి వచ్చింది. కొన్ని ప్రాంతాల్లో వాటిని తొలగించాం. అలాంటి సమస్య ఉంటే నేరుగా ప్రజలు తన దృష్టికి తీసుకువస్తే చర్యలు తీసుకుంటాం.

సరికొత్త డిజైన్ 'పరగమంజరి'

- ఓయూ బోటనీ విభాగం ఆవిష్కరణ
- పేటెంట్ హక్కు కోసం దరఖాస్తు



హైదరాబాద్ సిటీ, అక్టోబరు23 (ఆంధ్రజ్యోతి): పువ్వుల పుప్పొడి స్వరూపం లోని సంక్లిష్టమైన అందాన్ని వస్త్ర రూపకల్పనలో పొందుపరిచి 'పరగమంజరి' అనే సరికొత్త డిజైన్‌ను రూపొందించినట్లు ఉస్మానియా యూనివర్సిటీ ప్రకటించింది. ప్రసిద్ధిగాంచిన కలంకారి, పోచంపల్లి, ధర్మవరం ఉప్పాడ సంప్రదాయాలకు సమానంగా సరికొత్తగా పరగమంజరి అనే వినూత్న డిజైన్‌ను ఉస్మానియా యూనివర్సిటీలోని బోటనీ విభాగం ప్రాజెక్ట్ వర్క్‌లో భాగంగా తీసుకొచ్చింది. ఈ సరికొత్త డిజైన్ కొత్త తరానికి అద్భుతమైన దుస్తులను ఉత్పత్తి చేయడానికి దోహదపడుతుందని ఓయూ బోటనీ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అల్లం విజయ భాస్కర్ రెడ్డి, ఎంఎస్సీ విద్యార్థిని శివానీ నేత తెలిపారు. ఈ సరికొత్త అంశానికి పేటెంట్ హక్కుల కోసం దరఖాస్తు చేశామన్నారు. పరగమంజరి వస్త్ర, డిజైన్ పరిశ్రమలు రెండింటిపై గణనీయమైన ప్రభావం చూపుతుందని భావిస్తున్నామని తెలిపారు. పుప్పొడి అలంకార నమూనాల నుంచి తీసుకున్న ప్రత్యేకమైన ప్రేరణనని, సహజమైన సూక్ష్మ మూలకాలను వస్త్ర రూపకల్పనలో చేర్చడం ఇదే మొదటిసారని తెలిపారు. ఈ శాస్త్రీయ అంశాలను టెక్స్‌టైల్ డిజైన్‌లో ఏకీకృతం చేయడం ద్వారా పరగమంజరి భవిష్యత్ టెక్స్‌టైల్ టెక్నాలజీ పాఠ్యాంశాల్లో చేర్చడానికి మార్గం సుగమం చేస్తుందన్నారు.

అండర్-14 బాయ్స్ టీమ్‌కు ఎంపికైన త్రివేణి విద్యార్థి



విద్యార్థి సుజిత్‌ను అభినందిస్తున్న పాఠశాల డైరెక్టర్ డాక్టర్ జి.వీరేంద్రచౌదరి, ఉపాధ్యాయులు

మియాపూర్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): మదీనగూడలోని త్రివేణి పాఠశాలకు చెందిన విద్యార్థి రంగారెడ్డి జిల్లా అండర్-14 బాయ్స్ టీమ్‌కు ఎంపికైనట్లు స్కూల్ డైరెక్టర్ డాక్టర్ జి.వీరేంద్రచౌదరి తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, కోచ్‌లతో కలిసి విద్యార్థి సుజిత్‌ను అభినందించారు. ఇటీవల శంకర్‌పల్లిలో జరిగిన స్కూల్‌గేమ్స్‌లో సుజిత్ పాల్గొని అద్భుతమైన ప్రతిభ కనబరచడంతో అండర్-14 బాయ్స్‌టీమ్‌కు ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు.

ఎంయూడీఏ చైర్మన్‌ను కలిసిన కాంగ్రెస్ నేతలు



లక్ష్మణ్‌యాదవ్‌కు శుభాకాంక్షలు చెబుతున్న పట్వారీ శశిధర్‌టీమ్

హైదర్‌నగర్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): మహబూబ్‌నగర్ జిల్లా నూతన అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్(ఎంయూడీఏ) చైర్మన్ లక్ష్మణ్‌యాదవ్‌కు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్వారీ శశిధర్ టీమ్ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు బుధవారం మహబూబ్‌నగర్‌లోని జేజే ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మియాపూర్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): విద్యుత్‌లైన్ల మరమ్మతుల కారణంగా గురువారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మదీనగూడ ఫీడర్ పరిధిలో ఉదయం 10.30 నుంచి 12 గంటల వరకు కుషీనగర్, ప్రశాంత్‌నగర్, ఎంఏనగర్, ఎలియన్స్ అపార్ట్‌మెంట్స్, రాఘవేంద్రపాంచిజన్య, జనప్రియ వెస్ట్‌సిటీ, మక్తామహబూబ్‌పేట, కృష్ణసాయిఎన్‌క్లేవ్, జేపీఎన్‌నగర్, ఎఫ్‌సీఐకాలనీ, వీడియోకాలనీ, టీఎస్‌నగర్, చిరంజీవినగర్, అమన్‌కాలనీ, ఆర్టీసీకాలనీ రోడ్డునెంబర్ 18 నుంచి 22 వరకు విద్యుత్ ఉండదని తెలిపారు. ఈ మేరకు ఆయన బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

అభివృద్ధికి అడ్డంకులు లేకుండా చర్యలు తీసుకోవాలి



సిటీప్లానర్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గాంధీ

గచ్చిబౌలి, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పలు సమస్యలు, లింకురోడ్ల నిర్మాణంపై జీహెచ్‌ఎంసీ ప్రధానకార్యాలయంలో చీఫ్‌సిటీ ప్లానర్ శ్రీనివాస్‌తో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ చర్చించారు. ఎమ్మెల్యే గాంధీ కార్పొరేటర్లతో కలిసి ఆయనను కలిసి నియోజకవర్గంలో అభివృద్ధి, లింకు రోడ్ల పనులకు ఎటువంటి సాంకేతిక ఇబ్బందులు లేకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. శేరిలింగంపల్లిలో అభివృద్ధికి బాటలు వేసే విధంగా, ట్రాఫిక్ రహిత సమాజం కోసం మరిన్ని లింకురోడ్లు చేయాల్సివుందని, దీనికి స్థలసేకరణ జరిగి పెండింగ్‌లో ఉందన్నారు. చందానగర్‌లో శ్రీదేవి థియేటర్ రోడ్డు విస్తర్ణ పనులు, జేఎన్‌టీయూ నుంచి ప్రగతినగర్, గంగారం, మక్తా హెచ్‌ఎంటీ నుంచి పీజేఆర్‌ఎన్‌క్లేవ్ వరకు రోడ్డు విస్తర్ణ చేయాల్సి ఉందన్నారు. నల్లగండ్ల నుంచి శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయం వరకు లింకురోడ్డు పనులు చేపట్టాల్సి ఉందన్నారు. మియాపూర్ ప్రధాన రహదారి నుంచి కల్వరిటెంపుల్ మీదుగా హఫీజ్‌పేటలోని విజ్ఞాన్ స్కూల్ వరకు లింకు రోడ్డు, మైహోం జ్యూవెల్ నుంచి హఫీజ్‌పేట రైల్వే స్టేషన్ నుంచి జోనల్ కార్యాలయాన్ని కలిపే ఫ్లైఓవర్ పనులు చేపట్టాలని సూచించారు. పనులు సకాలంలో జరిగేలా చూడాలని గాంధీ కోరారు. మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకుడు రఘునాథ్‌రెడ్డి ఉన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను పంపిణీ చేస్తున్న పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

హైదర్‌నగర్: అర్హులందరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. బుధవారం సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హఫీజ్‌పేట గంగారంకు చెందిన నాసర్‌ఖాన్‌కు రూ.60,000, ప్రగతినగర్‌కు చెందిన మంజులతకు రూ.60,000 మంజూరైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి పేదల పక్షపాతి అని, ఆపదలో ఉన్న వారిని ముఖ్యమంత్రి సహాయనిధి ఆపన్నహస్తంలా ఆదుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అశోక్‌గౌడ్, నాయకులు నాయినేని చంద్రకాంత్‌రావు, శ్రీనివాస్‌యాదవ్, బ్రిక్ శ్రీనివాస్, పోతుల రాజేందర్, ఎండీ ఇబ్రహీం, అనిల్, సాంబయ్య, శ్రీహరి, పద్మ పాల్గొన్నారు.

ఎస్‌ఆర్‌డీపీ పనులను గడువులోగా పూర్తిచేయాలి

- జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఇలంబరిది



శిల్పా లే అవుట్‌లో వంతెన పనులను పరిశీలిస్తున్న జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఇలంబరిది

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): ఎస్‌ఆర్‌డీపీలో భాగంగా నిర్మిస్తోన్న వంతెనలు, ఆర్‌ఓబీ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఇలంబరిది ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. బుధవారం శిల్ప లే అవుట్-2, అరాంఘర్ నుంచి జూ పార్కు వరకు నిర్మిస్తోన్న వంతెనల పనులను హెచ్‌ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్, ఇంజనీర్ ఇన్ చీఫ్ దేవానంద్, జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. శాస్త్రిపురం ఆర్‌ఓబీ పనులను వేగవంతం చేసి త్వరగా అందుబాటులోకి వచ్చేలా చూడాలన్నారు. 33 కేవీ విద్యుత్ లైన్ కారణంగా శిల్ప లే అవుట్ వంతెన నిర్మాణంలో జాప్యం జరుగుతోందని ఇంజనీర్లు చెప్పగా.. వెంటనే టీజీఎస్‌పీడీసీఎల్ అధికారులతో కమిషనర్ మాట్లాడారు. విద్యుత్ లైన్ తొలగించాలని సూచించారు. అరాంఘర్ వంతెన పనులను వేగిరం చేయాలని, ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు.

పనులకు అడ్డొచ్చే స్తంభాలను తొలగించండి

గచ్చిబౌలి, అక్టోబరు23(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లిలో జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఇలంబరిది బుధవారం పర్యటించారు. ఆయన పదవీబాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటిసారిగా అధికారులతో కలిసి పర్యటించారు. గచ్చిబౌలి శిల్పాలేఔట్‌లో ఫ్లైఓవర్ ఫేజ్-2 పనులను హెచ్‌ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్, సీఈ దేవానంద్, జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. ఓఆర్‌ఆర్ నుంచి కొండాపూర్ వరకు ఫ్లైఓవర్ నిర్మాణ పనులకు అడ్డుగా వచ్చే విద్యుత్ స్తంభాలను వెంటనే తొలగించాలని ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఫ్లైఓవర్ నిర్మాణ పనులను మరింత వేగవంతం చేయాలన్నారు. ఈ ప్రాంతంలో నిత్యం ట్రాఫిక్ ఉంటుందని ఈ రహదారి కీలకమైందని, పనుల్లో జాప్యంవద్దని కాంట్రాక్టర్లను ఆదేశించారు. రాత్రింబవళ్లు పని చేసి గడువులోగా పూర్తిచేయాలని ఆదేశించారు. రహదారి విస్తరణకు ఆటంకంగా ఉన్న విద్యుత్ స్తంభాలు, కేబుల్స్ మార్పుకు సంబంధిత శాఖలు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యుత్ అధికారులు, జీహెచ్‌ఎంసీ అధికారులు పాల్గొన్నారు.

కుటుంబ సభ్యులకు భారం కాకూడదని

95 సంవత్సరాల వృద్ధురాలి ఆత్మహత్య

చిక్కడపల్లి, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): కుటుంబసభ్యులకు భారం కాకూడదని 95 సంవత్సరాల వృద్ధురాలు ఆత్మహత్యకు పాల్పడింది. చిక్కడపల్లి ఇన్‌స్పెక్టర్ బి. రాజునాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. జవహర్‌నగర్‌లోని దీక్షిత అపార్ట్‌మెంట్స్‌లో సరోజినీదేవి(95) నివసిస్తున్నారు. ఆమె భర్త గతంలోనే చనిపోయాడు. ముగ్గురు కుమార్తెలు, ఇద్దరు కుమారులున్నారు. ఒక కుమారుడు అమెరికాలో ఉంటారు. మరో కుమారుడు సరోజినీదేవి ఇంటికి సమీపంలోనే మరో అపార్ట్‌మెంట్‌లో ఉంటున్నాడు. సరోజినీదేవిని చూసుకోవడానికి సహాయకురాలిని ఏర్పాటు చేశారు. కుటుంబసభ్యులు కూడా వచ్చి ఆమె బాగోగులు చూస్తుంటారు. రెండురోజుల నుంచి సహాయకురాలు పనిలోకి రావడంలేదని సమచారం. బుధవారం సరోజినీదేవి అగ్గిపెట్టెతో చీరకు నిప్పంటించుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఇంట్లో నుంచి పొగలు వస్తుండడంతో చుట్టుపక్కల వారు పోలీసులకు సమాచారం అందించారు. వారు వచ్చి 80 శాతం కాలినగాయాలతో ఆమె అప్పటికే మృతిచెందినట్లు గుర్తించారు. కుటుంబ సభ్యులకు భారం కాకూడదనే సరోజినీదేవి ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చని ఇన్‌స్పెక్టర్ రాజునాయక్ తెలిపారు.

ప్రారంభమైన వేంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు

చందానగర్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): చందానగర్‌లోని విశాఖశారదపీఠాపాలిత వేంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు బుధవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం నుంచి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ చేశారు.

సాయంత్రం స్వామివారిని పురవీధుల్లో ఊరేగించారు. దీంతో చందానగర్ పరిసర ప్రాంతాలు గోవింద నామస్మరణలతో మార్మోగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అర్చక బృందం, భక్తులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయాలైన యువకుడి మృతి

చందానగర్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి ఓ యువకుడు బుధవారం మృతిచెందాడు. చందానగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... శేరిలింగంపల్లి నేతాజీనగర్ గుల్‌మొహర్ పార్కులో నివాసం ఉండే బోయ శ్రీను(20) ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తున్నాడు. ఈనెల 16న రాత్రి ఆదేకాలనీకి చెందిన స్నేహితుడు సతీష్ జన్మదిన వేడుకలు పూర్తిచేసుకుని స్నేహితులతో కలిసి రాత్రి 1గంట సమయంలో ఆటోలో భోజనానికి గచ్చిబౌలి వైపు వెళ్లాడు. ఆటోను గుర్తుతెలియని డీసీఎం ఢీ కొట్టింది. దీంతో బోయ శ్రీనుకు గాయాలయ్యాయి. దీంతో చికిత్స నిమిత్తం కొండాపూర్‌లోని ప్రభుత్వ ఆస్పత్రికి, మెరుగైన చికిత్స కోసం ఉస్మానియాకు తరలించారు. చికిత్సపొందుతూ పరిస్థితి విషమించి బుధవారం మృతిచెందాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అక్రమ నిర్మాణాలకు
మీటర్లు నిరాకరిస్తున్నాం

- గాజులరామారం విద్యుత్ ఏఈ చైతన్య భార్గవ్
- సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ సమస్యలను పరిష్కరిస్తా!



ఇంటర్వ్యూ

గాజులరామారం, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): గాజులరామారం విద్యుత్ సబ్-స్టేషన్ పరిధిలో ఎలాంటి విద్యుత్ సమస్యలున్నా వెంటనే పరిష్కరిస్తానని విద్యుత్ ఏఈ చైతన్య భార్గవ్ తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాలు, సిబ్బందిని సమన్వయం చేసుకొని, వినియోగదారులకు 24 గంటలు విద్యుత్ సరఫరాను అందిస్తున్నామని ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలను వెల్లడించారు.

- **ఆంధ్రజ్యోతి: ప్రభుత్వ భూములను ఆక్రమించి ఇళ్లు కట్టుకున్న వారికి విద్యుత్ మీటర్లు ఎలా మంజూరు చేస్తున్నారు.?**

ప్రభుత్వ భూమిని ఆక్రమించి ఇళ్లు నిర్మించుకున్న వారికి విద్యుత్ మీటర్లను నిరాకరిస్తున్నాం. ముఖ్యంగా ప్రభుత్వ సర్వే నంబరు 307, 308, 342, 329లో నూతన నిర్మాణాలకు విద్యుత్ మీటర్లు ఇవ్వడం లేదు.

- **ఆంధ్రజ్యోతి: అక్రమ నిర్మాణాలకు ఇబ్బడిముబ్బడిగా మీటర్లు ఇచ్చారనే ఆరోపణలు ఉన్నాయి. దీనిపై మీ స్పందన?**

ప్రస్తుతం ప్రభుత్వ స్థలాల్లో నూతనంగా నిర్మించుకున్న వారికి ఎలాంటి మీటర్లు ఇవ్వడం లేదు. దీనికి కూడా కుత్బుల్లాపూర్ తహశీల్దార్ ఆదేశాల మేరకు గత సంవత్సరం నుంచి మీటర్లు ఇవ్వడం లేదు.

- **ఆంధ్రజ్యోతి: గృహజ్యోతి జీరో బిల్లు రాని లబ్దిదారులు ఏమి చేయాలి?**

గృహజ్యోతి అప్లయ్ చేసుకున్న వారికి జీరో బిల్లు రాకుంటే వారి ఏరియాలో ఉన్న వార్డు ఆఫీసులో యజమాని రేషన్, ఆధార్, కరెంట్ బిల్లును అప్‌డేట్ చేసుకుంటే వెంటనే జీరో బిల్లు వస్తుంది.

- **ఆంధ్రజ్యోతి: 24 గంటలూ కరెంట్ ఇవ్వలేకపోతున్నారనే విమర్శలు వస్తున్నాయి. దీనిపై మీ స్పందన?**

ఎప్పుడైనా కరెంట్ వైర్లకు చెట్లకొమ్మలు అడ్డు వస్తే వాటిని తొలగించేందుకు కరెంట్‌ను నిలిపివేస్తాం. లైన్‌లు ఎక్కడైనా బ్రేక్‌డౌన్ అయితే కరెంట్‌ను ఆపి వేస్తున్నాం. నిత్యం విద్యుత్ ఉంటుంది.

- **ఆంధ్రజ్యోతి: కొత్త మీటర్లకు ఏయే ధ్రువపత్రాలు ఇవ్వాలి?**

కొత్త మీటర్లు తీసుకునేందుకు ప్రభుత్వం చాలా సులభతరం చేసింది. భూమి రిజిస్ట్రేషన్ పత్రాలు, ఆధార్ కాపీ ఉంటే ఆన్‌లైన్‌లో అయిదు నిమిషాల్లో అప్లయ్ చేసుకోవచ్చు.

అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా
ఆక్సిజన్ పార్కు



సందర్శకులకు ఆహ్లాదాన్ని పంచవలసిన పార్కు ఆకతాయిలకు అడ్డాగా మారింది. సాయంత్రం అయ్యిందంటే గంజాయి బ్యాచ్, మందుబాబులు, పార్కులో చేరి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతూ పార్కుకు వచ్చి పోయే వారిని ఇబ్బందులకు గురిచేస్తున్నారు. సంబంధిత అధికారులు తగిన చర్యలు చేపట్టాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

- వాకర్స్‌ను భయపెడుతున్న అల్లరి మూకలు
- పార్కులో ఎక్కడ చూసినా మందు సీసాలు
- గంజాయిదారులకు అడ్డాగా గాజులరామారం పార్కు

గాజులరామారం, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): గాజులరామారం డివిజన్‌లోని గాజులరామారం నుంచి లాల్‌సాహెబ్‌గూడకు వెళ్లే ప్రధాన రోడ్డులో ఉన్న ప్రాణవాయువు అర్బన్ ఫారెస్టు పార్కు (ఆక్సిజన్ పార్కు)లో ఆకతాయిలు తిష్టవేస్తున్నారు. వీరిని అరికట్టేందుకు అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టకపోవడంతో వారు ఆడిందే ఆటగా, పాడిందే పాటగా వారి ఆటలు సాగుతున్నాయి. గత ప్రభుత్వం హయాంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండేందుకు జీహెచ్‌ఎంసీ, ఫారెస్టు అధికారుల సంయుక్తంతో సుమారు 20 ఎకరాల్లో లక్షలు వెచ్చించి ఆక్సిజన్ పార్కును అందుబాటులోకి తెచ్చారు.

ప్రారంభించిన నాటి నుంచి కొన్ని రోజులు బాగానే ఉన్నా, అటు తరువాత గంజాయి బ్యాచ్‌లకు, మందుబాబులకు అడ్డాగా మారిపోయింది. పార్కు చుట్టూ ఎటువంటి రక్షణ గోడ లేకపోవడంతో రాత్రివేళలో ప్రధాన గేటుకు కూతవేటు దూరంలో ఖాళీ ప్రదేశం నుంచి పోకిరీలు పార్కులో చేరి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారు. ఇదేమని సందర్శకులు ప్రశ్నిస్తే వారిపై తిరగబడి దాడులకు దిగుతున్నారు. దీంతో ప్రజలు మానసిక ప్రశాంతత కోసం ఈ పార్కుకు రావాలంటేనే జంకుతున్నారు. పిల్లలు ఆడుకునేందుకు ఆట వస్తువులను ఏర్పాటు చేస్తే, వాటిని దొంగలు ఎత్తుకెళ్లారు.

వెలగని సోలార్ లైట్లు

పార్కులో ఏర్పాటు చేసిన సోలార్ లైట్లను మందుబాబులు రాళ్లతో పగలకొట్టి, వెలగకుండా చేశారు. దీంతో సాయంత్రం పూట పార్కులో వాకింగ్ చేసేందుకు వాకర్స్ వెనుకంజ వేస్తున్నారు. 20 ఎకరాల్లో ఉన్న ఈ పార్కు ప్రధాన మూల మలుపులు, రోడ్డుల పక్కన ఏర్పాటు చేసిన లైట్ల సంగతి ఇలా ఉంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం అవుతుంది. ఉదయం పూట కాపాల కొరకు సిబ్బంది ఉన్నా, రాత్రి వేళలో ఉండకపోవడంతో పోకిరీల ఆటలు సాగున్నాయని స్థానికులు చెబుతున్నారు. సిబ్బంది పార్కుకు అడ్డదారిగా వచ్చే మందుబాబులను ప్రశ్నిస్తే, వారిపైనే తిరగబడుతున్నారు. గుట్టల సందుల్లో ఉన్న రిలాక్స్ బెంచీలను గంజాయి బ్యాచ్‌లు అడ్డాగా చేసుకొని గంజాయి సేవిస్తున్నారు. మందుబాబులు మందు సీసాలను రోడ్లపై పగులకొడుతున్నారు. ఎక్కడ చూసినా చెత్తా, చెదారంతో అపరిశుభ్రంగా ఆక్సిజన్ పార్కు తయారైందని సందర్శకులు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.

ఆనవాలు లేకుండా పోయిన బొమ్మలు

పార్కు అందంగా కనపడేందుకు అధికారులు పార్కు చుట్టూ, మధ్యలో నెమలి, ఈగలు, పులి, పిచ్చుకలు వంటి అనేకరకాల బొమ్మలను లక్షలు వెచ్చించి ఏర్పాటు చేస్తే, వాటిని ఆకతాయిలు ఆనవాలు లేకుండా పగలు కొట్టారు.

అధ్వానంగా టాయిలెట్స్

సందర్శకుల సౌకర్యార్థం టాయిలెట్స్‌ను ఏర్పాటు చేస్తే, వాటిలో ఉన్న వాటర్ ట్యాంక్, వాష్ బేషిన్, కుండీలను పగలుకొట్టారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, ఆక్సిజన్ పార్కులోకి ఆకతాయిలు రాకుండా చూడాలని కోరుతున్నారు.


వెలగని సోలార్ లైట్లు


ఆకతాయిలు విరగ్గొట్టిన పులి బొమ్మ


నిరుపయోగంగా ఉన్న టాయిలెట్స్


పార్కులో మందు సీసాలు

అధ్వానంగా మారిన పార్కు



లక్షలు రూపాయలు ఖర్చు చేసి ఏర్పాటు చేసిన పార్కు అధ్వానంగా తయారైంది. ఎక్కడ చూసినా మందు సీసాలు, చెత్తా, చెదారం కనపడుతున్నాయి. రాత్రి అయితే అడ్డదారిలో యువకులు పార్కులో చేరి, మందు తాగుతున్నారు.

– లక్ష్మణ్, గాజులరామారం

పార్కుపై అధికారులు దృష్టి పెట్టాలి



అధికారులు ఈ పార్కుపై దృష్టి పెట్టి పార్కుకు వచ్చే ఆకతాయిల ఆట కట్టించాలి. రాత్రివేళలో నిఘా ఏర్పాటు చేసి, పార్కులో జరుగుతున్న అసాంఘిక కార్యక్రమాలను అరికట్టాలి.

– సురేష్, గాజులరామారం

'స్వదేశీ' విధానంతో స్వయం సమృద్ధి : గవర్నర్


స్వదేశీ మేళాను ప్రారంభిస్తున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

పంజాగుట్ట, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): 'స్వదేశీ' అనేది కేవలం ఆర్థికపరమైన విధాన కాదని.. ఇది స్వయం సమృద్ధికి తారక మంత్రమని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. స్వదేశీ జాగరణ మంచ్, స్వావలంబి భారత్ అభియాన్ ఆధ్వర్యంలో నెక్లెస్ రోడ్ పీపుల్స్ ప్లాజాలో ఏర్పాటు చేసిన స్వదేశీ మేళాను గవర్నర్ జిష్ణుదేవ్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత 30 సంవత్సరాలుగా స్వదేశీ జాగరణ మంచ్ స్థానిక కళాకారులను, స్థానిక ఉత్పత్తులను, స్థానిక వ్యాపారులను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. స్వదేశీ వస్తువులను కొనుగోలు చేసి వినియోగించడం వల్ల దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ మేళాలో 350 స్టాల్స్‌ను ఏర్పాటు చేయగా, ఈ నెల 27 వరకు మేళా కొనసాగనుంది. ఈ క్యాక్రమంలో స్వదేశీ జాగరణ మంచ్ జాతీయ కన్వీనర్ సి.ఎ.ఆర్.సుందరం స్వదేశీ జాగరణ మంచ్ తెలంగాణ కన్వీనర్ హరీశ్‌బాబు, గంగోత్రి డెవలపర్స్ సీఎండీ మధురాంరెడ్డి, స్వావలంబి భారత్ అభియాన్ కన్వీనర్ జి.రమేష్ గౌడ్, స్వదేశీ మేళా కన్వీనర్ ఇంద్రసేనారెడ్డి పాల్గొన్నారు.

నేటి నుంచి ఫార్మా ఇండియా ఎక్స్‌పో-2024

పంజాగుట్ట, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): ఇండియన్ ఎగ్జిబిషన్ సర్వీసెస్ ఆధ్వర్యంలో జెనెసిస్ ఇన్ఫర్మేటిక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో మాదాపూర్‌లోని హైటెక్స్‌లో ఈనెల 24, 25, 26 తేదీల్లో ఫార్మా ఇండియా ఎక్స్ పో- 2024 నిర్వహించనున్నారు. ఈ ఎక్స్‌పోలో దేశ, విదేశాలకు చెందిన ఫార్మా, హెల్త్ కేర్, టెక్నాలజీ రంగ నిపుణులు పాల్గొంటారని ఇండియన్ ఎగ్జిబిషన్ సర్వీసెస్ సీఈవో స్వదేశీకుమార్ తెలిపారు.

బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో క్లినికల్ సైంటిస్ట్, జాతీయ బీసీ దళ్ అధ్యక్షులు దుండ్ర కుమారస్వామి, జెనెసిస్ ఇన్ఫర్మేటిక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో డాక్టర్ వినయ్, క్లినిసోల్ వ్యవస్థాపకుడు సీఎస్ ముజీబుద్దీన్, డాక్టర్ శ్రీధర్‌రెడ్డి, ఎన్.కె.ఫైగల్ తదితరులు ఎక్స్‌పో పోస్టర్‌ను ఆవిష్కరించారు. మూడురోజుల పాటు జరిగే కార్యక్రమంలో వివిధ అంశాలపై చర్చించనున్నట్లు తెలిపారు.


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న స్వదేశీకుమార్, కుమారస్వామి, డాక్టర్ వినయ్ తదితరులు

నిర్వీర్యంగా మారిన ఇంకుడు గుంతలు

షాపూర్‌నగర్, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): నీటి సంరక్షణకు ప్రతి ఇంటి నిర్మాణంలో ఇంకుడుగుంత విధిగా ఏర్పాటుచేసుకోవాలని ప్రభుత్వ నిబంధనలు ఉన్నా అందుకు విరుద్ధంగా ఇంకుడు గుంతలు లేకుండానే ఇళ్ల నిర్మాణాలను చేపడుతున్నారు. గతంలో జలమండలి ఆధ్వరంలో నియోజకవర్గంలో అన్ని బస్తీలు, కాలనీల్లో లక్షలు వెచ్చించి ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టారు. ప్రస్తుతం కొన్ని కాలనీల్లో ఫుట్‌పాత్‌లు ఏర్పాటుచేయడంతో ఇంకుడు గుంతలపైనే ఫుట్‌పాత్‌లు వేయడంతో లక్షలు వెచ్చించి చేపట్టిన ఇంకుడు గుంతలు నేడు కనుమరుగయ్యాయనే చెప్పాలి. వీటి నిర్వహణపై సర్కిల్ అధికారులకు, జలమండలి వారికి చిత్తశుద్ధి లోపించిందని పలువురు ఆరోపిస్తున్నారు. జంట సర్కిళ్ల పరిధిలో దాదాపు 15 వందల ఇంకుడు గుంతలకు పైనే నిర్మించారు. మూడు చోట్ల భారీ ఇంకుడు గుంతలను నిర్మించారు. ప్రతీ సంవత్సరం ఇంకుడు గుంతలను తవ్వి మట్టి, కంకర మార్చుతూ నీరు ఇంకేటట్లుగా చేయాల్సిన బాధ్యత ఉన్నా ఆ దిశగా పని చేయడం లేదు. ఇంకుడు గుంతలతో భూగర్భ జలాలు పెరగడంతో పాటు నీటి సమస్యను అరికట్టేందుకు దోహదపడతాయి.ఇప్పటికైనా నీటిని సంరక్షించేందుకు, భావితరాలకు నీటి కొరత లేకుండా ఉండేలా సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.


మార్కేండేయ నగర్‌లో వృథాగా ఉన్న ఇంకుడుగుంత


చెత్తా, చెదారంతో నిరుపయోగంగా ఉన్న ఇంకుడుగుంత

ఇంకుడు గుంతలతో ఎన్నో ఉపయోగాలు



ప్రస్తుతం నిర్మిస్తున్న ఇంకుడు గుంతలు తాత్కాలిక డ్రైనేజీ అవసరాల కోసం వినియోగిస్తున్నారు. పూర్తిస్థాయిలో డ్రైనేజీలు, కాలువలు నిర్మించి, ఇళ్లలో వృథాగా పోయే నీటితో పాటు వర్షపు నీటిని కూడా గుంతల్లోకి పోయేవిధంగా చేర్చవచ్చు. వీటితో భూగర్భ జలాలు పెరుగుతాయి. కాలనీల్లో పెద్ద ఎత్తున ఇంకుడు గుంతలు నిర్మాణం చేపడితే భవిష్యత్తులో భూగర్భ జలాల అభివృద్ధికి దోహదపడతాయి.

– ఇంద్రసేనారెడ్డి, గాజులరామారం

ఎస్‌ఆర్‌డీపీ పనులను త్వరితగతిన పూర్తిచేయండి

- జీహెచ్‌ఎంసీ కమిషనర్

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): ఎస్‌ఆర్‌డీపీలో భాగంగా నిర్మిస్తోన్న వంతెనలు, ఆర్‌ఓబీ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఇలంబరిది ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. బుధవారం శిల్ప లే అవుట్-2, అరాంఘర్ నుంచి జూ పార్కు వరకు నిర్మిస్తోన్న వంతెనల పనులను హెచ్‌ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్, ఇంజనీర్ ఇన్ చీఫ్ దేవానంద్, జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డితో కలిసి పరిశీలించారు. శాస్త్రిపురం ఆర్‌ఓబీ పనులను వేగవంతం చేసి త్వరగా అందుబాటులోకి వచ్చేలా చూడాలన్నారు. 33 కేవీ విద్యుత్ లైన్ కారణంగా శిల్ప లే అవుట్ వంతెన నిర్మాణంలో జాప్యం జరుగుతోందని ఇంజనీర్లు చెప్పగా.. వెంటనే టీజీఎస్‌పీడీసీఎల్ అధికారులతో కమిషనర్ మాట్లాడారు. విద్యుత్ లైన్ తొలగించాలని సూచించారు. అరాంఘర్ వంతెన పనులను వేగిరం చేయాలని, ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు.


శిల్పా లే అవుట్‌లో వంతెన పనులను పరిశీలిస్తున్న జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఇలంబరిది

పోలీస్ అమరవీరులు.. త్యాగాల తురుపు ముక్కలు..


ఏసీపీ నాగభూషణంను అభినందిస్తున్న సీపీ అవినాశ్ మహంతి, జాయింట్ సీపీ జోయల్ డేవిస్

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): పోలీస్ అమరవీరులు.. త్యాగాల తరుపు ముక్కలు.. అంటూ పోలీస్ అమర వీరుల త్యాగాలను స్మరిస్తూ, విధి నిర్వహణలో వారు కనబరిచిన ధైర్యాన్ని, నిజాయితీని ప్రతిబింబించేలా పాట రాసిన శంషాబాద్ ట్రాఫిక్ ఏసీపీ నాగభూషణం పరికెను సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి, జాయింట్ కమిషనర్ జోయల్ డేవిస్ బుధవారం కమిషనరేట్ కార్యాలయంలో అభినందించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. ప్రజారక్షణ, శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తూ.. విధి నిర్వహణలో అసువులుబాసిన పోలీస్ అమర వీరుల గురించి పాట రాయడం, దానికి సంగీతం సమకూర్చి పోలీస్ శాఖకు అందించడం అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా పాటను ఆలపించిన నాంపల్లి పోలీస్‌స్టేషన్ హోంగార్డు వెంకటయ్య, సంగీతం సమకూర్చిన వెంకట్ బోస్కాలకూ సీపీ శుభాకాంక్షలు తెలిపారు.

సీసీ రోడ్డు నిర్మించి ట్రాఫిక్ కష్టాలను తీర్చండి

- కెఎం.ప్రతాప్



కెఎం.ప్రతాప్

కుత్బుల్లాపూర్, అక్టోబరు23(ఆంధ్రజ్యోతి): చింతల్ ఎల్లమ్మ దేవాలయం ప్రాంతంలో పెరిగిపోతున్న ట్రాఫిక్ నియంత్రణకు సహారా హోటల్ నుంచి మాణిక్యనగర్ పల్లవి స్కూల్ వరకు 30ఫీట్ల సీసీ రోడ్డు నిర్మించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, రంగారెడ్డి మాజీ డీసీసీ అధ్యక్షుడు కెఎం.ప్రతాప్ కుత్బుల్లాపూర్ ఉపకమిషనర్ నర్సింహ్మాకు బుధవారం వినతిపత్రాన్ని అందించారు. కుత్బుల్లాపూర్ డివిజన్ చింతల్ ఎల్లమ్మ దేవాలయం రోడ్డు వాహనాల రాకపోకలతో నిత్యం ట్రాఫిక్ జామ్ అవుతుందన్నారు. రోడ్డు నిర్మించడం మూలంగా ఈ సమస్యను పరిష్కరించవచ్చని తెలిపారు.

సరికొత్త డిజైన్ 'పరగమంజరి'

- ఓయూ బోటనీ విభాగం ప్రాజెక్టు వర్క్‌లో ఆవిష్కరణ
- పేటెంట్ హక్కుల కోసం దరఖాస్తు

హైదరాబాద్ సిటీ, అక్టోబరు23 (ఆంధ్రజ్యోతి): పువ్వుల పుప్పొడి స్వరూపంలోని సంక్లిష్టమైన అందాన్ని వస్త్ర రూపకల్పనలో పొందుపరిచి 'పరగమంజరి' అనే సరికొత్త డిజైన్‌ను రూపొందించినట్లు ఉస్మానియా యూనివర్సిటీ ప్రకటించింది. ప్రసిద్ధిగాంచిన కలంకారి, పోచంపల్లి, ధర్మవరం ఉప్పాడ సంప్రదాయాలకు సమానంగా సరికొత్తగా పరగమంజరి అనే వినూత్న డిజైన్‌ను ఉస్మానియా యూనివర్సిటీలోని బోటనీ విభాగం ప్రాజెక్ట్ వర్క్‌లో భాగంగా తీసుకొచ్చింది. ఈ సరికొత్త డిజైన్ కొత్త తరానికి అద్భుతమైన దుస్తులను ఉత్పత్తి చేయడానికి దోహదపడుతుందని ఓయూ బోటనీ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అల్లం విజయ భాస్కర్ రెడ్డి, ఎంఎస్సీ విద్యార్థిని శివానీ నేత తెలిపారు. ఈ సరికొత్త అంశానికి పేటెంట్ హక్కుల కోసం దరఖాస్తు చేశామన్నారు. పరగమంజరి వస్త్ర, డిజైన్ పరిశ్రమలు రెండింటిపై గణనీయమైన ప్రభావం చూపుతుందని భావిస్తున్నామని తెలిపారు. పుప్పొడి అలంకార నమూనాల నుంచి తీసుకున్న ప్రత్యేకమైన ప్రేరణనని, సహజమైన సూక్ష్మ మూలకాలను వస్త్ర రూపకల్పనలో చేర్చడం ఇదే మొదటిసారని తెలిపారు. ఈ శాస్త్రీయ అంశాలను టెక్స్‌టైల్ డిజైన్‌లో ఏకీకృతం చేయడం ద్వారా పరగమంజరి భవిష్యత్ టెక్స్‌టైల్ టెక్నాలజీ పాఠ్యాంశాల్లో చేర్చడానికి మార్గం సుగమం చేస్తుందన్నారు.



విద్యా కమిషన్ మెంబర్‌గా బాధ్యతలు చేపట్టిన జ్యోత్స్న శివారెడ్డి

జీడిమెట్ల, అక్టోబరు23(ఆంధ్రజ్యోతి): తెలంగాణ విద్యా కమిషన్ మెంబర్‌గా కందాడి జ్యోత్స్న శివారెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టారు. ప్రొఫెసర్ పీ.ఎల్.విశ్వేశ్వరావు సమక్షంలో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం తనపై ఎంతో నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించారని, వారి నమ్మకాన్ని వమ్ముచేయకుండా తెలంగాణ రాష్ట్రంలో విద్యావ్యాప్తికి తన వంతు కృషి చేస్తానన్నారు.


బాధ్యతలు చేపట్టిన జ్యోత్స్న శివారెడ్డి


- ప్రత్యేక పూజలు

ఆలయాల సందర్శన వల్ల మానసిక ప్రశాంతత పెరుగుతుందని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కొలన్ హన్మంత్‌రెడ్డి అన్నారు. కొంపల్లి మున్సిపల్‌లోని దూలపల్లి సాయినగర్‌లో శ్రీశ్రీశ్రీ పోచమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ప్రసన్నకుమార్, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, శివకుమార్‌గౌడ్, తులసిరెడ్డి, గణేష్, ప్రసాద్ పాల్గొన్నారు.

– దుండిగల్ (ఆంధ్రజ్యోతి)

మండలి ముగియనున్నా ప్రజా సమస్యలు పట్టవా : బీజేపీ

నిజాంపేట్, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని నెలకొన్న సమస్యలను పరిష్కరించాలంటూ మున్సిపల్ కార్పొరేషన్ టౌన్‌ప్లానింగ్ ఏసీపీ జోత్స్న, ఇంజనీరింగ్ అధికారులకు బీజేపీ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నిజాంపేట్ బీజేపీ అధ్యక్షుడు భిక్షపతి యాదవ్ మాట్లాడుతూ ప్రస్తుతం కమిషనర్ దీర్ఘకాలిక సెలవులపై వెళ్లడంతో కార్పొరేషన్‌లోని అనేక పనులు పెండింగ్‌లో ఉన్నాయని, త్వరలోనే పాలక మండలి మండలి పదవి ముగియనున్నడంతో నాయకులు ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. ముఖ్యంగా రోడ్లు, డ్రైనేజీలకు మరమ్మత్తులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు.

నిజాంపేట్ మున్సిపల్ ఆఫీసు నుంచి మెయిన్ రోడ్డు వరకు ఆక్రమించుకొని కమర్షియల్ షాపులు వెలుస్తున్నాయని, దీంతో నిత్యం ట్రాఫిక్ జామ్ అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గుప్త, దాసి నాగరాజు, సతీష్, సుమన్‌రావు పాల్గొన్నారు.


మున్సిపల్ కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ ఏసీపీ జోత్స్నకు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తా : శంభీపూర్ రాజు

దుండిగల్, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్నానని మేడ్చల్‌జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలుప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలంటూ కాలనీ వాసులు, నాయకులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఆయన పలు శాఖల అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు.


ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును కలిసిన కాలనీ వాసులు, నాయకులు

స్పీకర్ పునరావాస కేంద్రానికి విశ్వ గురువు ప్రతినిధులు

దుండిగల్, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ ఉపకార్, స్పీకర్ పునరావాస కేంద్రాన్ని బ్రిటీష్ డిప్యూటీ హై కమిషనర్ గెరెథ్‌వైన్ ఓవెన్‌తో కలిసి విశ్వ గురువు ప్రతినిధి వరల్డ్ రికార్డు సీఈఓ సత్యనోళ్ల రాంబాబు సందర్శించారు. అనంతరం వారు పునరావాస కేంద్రా న్ని సందర్శించి, అక్కడ ఉంటున్న చిన్నారులను,మానసిక దివ్యాంగులను పలకరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎంఆర్ఎస్ రాజు, డాక్టర్ హన్మంతరావు, మార్కేండేయ, నాగేశ్వ రరావు పాల్గొన్నారు.


బ్రిటీష్ డిప్యూటీ హైకమిషనర్ గెరెథ్‌వైన్ ఓవెన్‌ను సన్మానిస్తున్న సత్యనోళ్ల రాంబాబు